# ఇంటి దెయ్యం

శారదానికేతనం ఒక పెద్దమేడ ఊరికి మైలుదూరాన్ని ఉంది ఆ చుట్టుపట్లలోకల్లా అదే పెద్దది వాళ్ళా యింట్లో చాలా కాలం నుంచి ఉంటున్నారు. వాళ్ళ పూర్వుల్లో శ్రీనాధం, అనే పిసినిగొట్టు జమిందారుండేవాడు చచ్చింతర్వాత కూడా ఆ యింటిమీది భ్రమపోక దెయ్యంపై ఎన్నోవేల సంవత్సరాలనుండి దాన్నాశ్రయించుకొని ఉన్నాడు

ఆరాత్రి మహా చీకటిగా ఉంది అలవాటు ప్రకారం శ్రీనాధం మూసిన తలుపుల్లోంచి పెద్దగదిలోకి వెళ్ళి అటూ యిటూ తిరుగుతున్నాడు అంతా నిశ్శబ్దంగా ఉంది గదిలోనివన్నీ సరీగా ఉన్నాయో లేవో సరిచూసుకొని పక్కగదిలోకి గోడలోంచి దూరి వెళిపోబోతున్న సమయానికి ఒ భయంకరమైన శబ్దంవతనికి వినిపించింది 'ఇదేం విటి చెప్మా?' అని తన్లోనే అనుకొని చుట్టూ చూశాడు. కాని ఆ శబ్దానికి కారణం తెలిసింది కాదు అది అంతకంతకీ ఎక్కువై పోతోంది "బర్ర్ పట్ టప్ గర్ర్ ఓఓఓ" అని అప్పుడప్పుడు వినిపిస్తోంది దూరంగా సంగీతం కూడా వినిపించినట్టనిపించింది మళ్ళీ ఆ చప్పుడు వచ్చి ఆ సంగీతాన్ని విననివ్వకుండా చేసింది

శ్రీనాధానికి చాలా ఆశ్చర్యంవేసింది ఎంత వెతికినా ఓపిట్టేనాకనిపించదు. కొంతసటికి భయం వెయ్యడం కూడా ప్రారంభించింది కాళ్ళు గజగజా వొణికిపొయ్యాయి దేదో పులిమీద పుట్టలావుందిరా బాబో ళ్ళూ ఇక్కడ మందేరాజ్యం కాని నాకన్న పెద్దదెయ్యంవేదో ఇక్కడ ప్రవేశించినట్టుంది కాకపోతే అంత పెద్ద కలు వేస్తుందా?" అనుకుని హడలిపొయ్యాడు. కళ్ళంట నీళ్లు గిర్రున తిరిగాయి ఇంకక్కడుండడానికి ధైర్యం చాలిందికాదు ఒహ గెంతుగెంతి మూసేసిన కిటికీఅద్దాల్లోంచి పారిపోయాడు

మళ్ళీ ఆ శబ్దం వినిపించింది పక్కగదిలోంచి "మ్యద్రాసురేడియో—ఇప్పుడు టైగర్ తాతారావుగారు పాడతారు" ఆరాత్రినుండి శ్రీనాధం మరికికరులేదు

—'నవ్యవిహారి'

# రిక్షా

బాబూ మెయిల్లో తీసికెళ్ళుతానండీ రైలు అందుతేనే డబ్బులుఇవ్వండి

కాదురా పదిహేను నిమిషాలేవుందిరా

'అయిదునిమిషాలే చాలండి'

'సరే

ఎయ్ తప్పుకో, రిక్షా తప్పుకోవయ్యా మెయిల్గాడీ కనపట్టంలేదూ?

అల్లాగే ఆయిలు కదిలినట్టే రిక్షాచక్రం తనలోవుండే కొత్తందాన్ని అంగిత్తీసుకుంటూ మూడునెలలు తోసెనుసింది

నడవ మేమిరా

బాబూ లాగుతున్నాను

నడిపేముందలు వెళ్ళుతానేమో రైలు అందుతుందోలేదో

గాడిదకొడకా గంటన్నరలో కోర్టువని కూడాను త్వరగా నడవరా

అల్లాగే బాబూ

అంతే, కుళ్ళుకుంటూనే ఆయాసంతో నే రుక్కుకుంటూ రైలుకు రక్తం ధారపోసేడు.

వారం గడిచింది

ఆరోజు సకం, సకం ఈడుస్తు పెద్దదగ్గుతో, రక్తం కక్కుకొని చచ్చేడు దారిలో రోడ్డుమీద మునిసిపల్ పెంటబండి వచ్చి కుక్కచచ్చినట్టే దాన్ని వేసుకొని వెళ్లేరు

ఎదురుగాఉన్న రిక్షా మనజ శరీరాల్ని బలిగొన్న అమ్మవారిలాగే మెరిసిపోయింది. కాని అరిగిపోయిన టైరు ఏడ్చింది

—కె లింగరాజు.

# రాజుగారి బోల్తా

అనగా అనగా ఒకరాజుండేవాడు. ఒక రోజున చాలా వేగంగాలేచాడు లేవగానే బయటికిచూచాడు. సరిగా—ఆసమయానికే చాకలి భుజంమీద బట్టలమూటవేసుకుని బయల్దేరాడు ఆ త్రోవనే

రాజుగారు శకునం బాగులేదని—వెనక్కి వంగేరు టపీమన్నది బుర్ర కిటికీఅంచుతగిలి. తల పగిలింది రక్తంకారింది రాజుకి కోపం వచ్చింది తనకి దెబ్బతగలడానికి చాకలే కారణంఅని నిశ్చయించారు రాజుగారు చాకల్ని పిలిపించారు వాడికి ఉరిశిక్షవేశాం అన్నారు చాకలి కారణంఅడిగాడు. రాజుగారు యిలాఅన్నారు. "ఓరీ నిర్భాగ్యా! నీ ముఖం చూడబట్టే నాకు దెబ్బతగిలింది అందుకే నీకు ఉరిశిక్ష వేశాను"

చాకలి యుక్తిగా యిల అన్నాడు "హుజూర్! నేను యివ్వాళలేవగానే ప్రభువు వారిముఖంచూచాను. అందుకే—నాకు ఉరిశిక్షవచ్చింది" నిండుసభలో రాజుగారు మరి మాట్లాడలేకపోయారు నోటికి తాళంపడ్డది! నీళ్లు మింగారు! సిగ్గుపడ్డారు! చాకల్ని విడిచిపెట్టారు

—వెంకటరమణమూర్తి.